# మామిడిచెట్టు

-సిహెచ్. లలితా విజయ్‌కుమార్

ఇంకాసేపట్లో జరగబోయే పెళ్లిచూపుల హడావిడితో ఇల్లంతా సందడిగా వుంది. రాజారావ్, అన్నపూర్ణల పెద్దమ్మాయి 'సుందరి'కి పెళ్లిచూపులు. రాజారావ్ దగ్గరి బంధువుల అబ్బాయి ప్రసాద్‌ది మంచి ఉద్యోగం, అన్నివిధాలా అనువయిన సంబంధం కావడంతో సుందరినీ ఒప్పించారు. సుందరి పేరుకు సుందరయినా బుద్ధికి మాత్రం టింగరి. ప్రతిదాంట్లో తన పంతమే నెగ్గాలనుకునే జగమొండి.

"పెళ్లయితే అదే మారుతుందిలే" అంటూ అన్నపూర్ణ కూతుర్ని వెనకేసుకొచ్చేది. అబ్బాయి వాళ్లు వస్తున్నామంటూ ఫోను చేయడంతో టెన్షన్ మొదలయింది రాజారావ్‌కు. సుందరి మాత్రం నింపాదిగా వుంది.

రంగరావు, శారదమ్మలు కొడుకు ప్రసాద్, కూతురు స్వప్న, మరో నలుగురు బంధువుల్తో కార్లోంచి దిగారు. టీ, టిఫిన్లు అయ్యాక అమ్మాయిని చూసే కార్యక్రమం మొదలయింది. సుందరిని తొలి చూపు లోనే ఓ.కే. చేశాడు ప్రసాద్. కాని, సుందరికే- పొట్టిగా, కురచగా వున్న ప్రసాదంటే అంతగా నచ్చలేదు. ముక్తసరిగా వుండిపోయింది.

రాజారావ్ దంపతులకు ఈ సంబంధమంటే ముందు నుంచీ ఆసక్తి వుంది, కాబట్టి సుందరికి ఎన్నో విధాలుగా సర్దిచెప్పి ఒప్పించారు.

సుందరికి నాక్కాబోయే భర్త ఫలానా విధంగా వుండాలన్న కోరిక పెద్దగా లేకపోయినా తన మాటకు ఎదురు చెప్పనివాడయితే చాల్లే అనుకునే మనస్తత్వం.

ఓ మంచి ముహూర్తాన పెళ్లి బాజాలు మోగి సుందరి, ప్రసాద్‌లు ఏకమయ్యారు. రాజారావ్‌గారు కట్న కానుకల కింద ప్లాటు, బంగారం, సామగ్రి భారీగానే పెట్టాడు. పెళ్లి తంతు ముగిసింది. సుందరి అత్తారింట్లో అడుగు పెట్టే రోజూ రానే వచ్చింది.

సుందరి అత్తగారు శారదమ్మ మంచి మనిషి. అత్తవారింట్లో సుందరికి ఏ లోటూ లేదు. తన పుట్టింట్లో వున్నట్లుగానే వుంది.

ఎదుటి వాళ్లను నొప్పించ వద్దనే శారదమ్మకు, ఎవరెలాపోతే నాకేం అనుకునే సుందరి మధ్య సయోధ్య మూన్నాళ్ల ముచ్చటే అయింది. పుట్టింట్లో గారాభంగా పెరిగి, సర్వ సౌఖ్యాలకు అలవాటు పడిన సుందరికి అత్తారింటి వంటింటి పని గిట్టేదికాదు. ఓ రోజు- "అమ్మాయ్! లే! ఇవాళ సెలవు కదా! స్పెషల్ ఏదయినా చేద్దాం" అంటూ ఏడు దాటినా లేవని కోడల్ని లేపే ప్రయత్నం చేసింది శారదమ్మ. పుట్టింట్లో తొమ్మిదయినా ఎవరూ లేపని తనను లేపేసరికి అత్తగారి మీద పట్టరాని కోపం వచ్చింది సుందరికి. ఏమీ అన్లేక, కళ్లు నులుముకుంటూ, లేచి ముఖం కడుక్కుని, వంట గదిలోకి వెళ్లింది. ముఖం కడగ్గానే టీ తాగే అలవాటున్న సుందరికి, అది అందడం కాస్త ఆలస్యమయినందుకు చిరాకెత్తింది. శారదమ్మ టీ చేసి ఇచ్చింది. మగాళ్లు బజారుకి వెళ్లారు. స్వప్న తన రూంలో చదువుకుంటుంది. శారదమ్మ టిఫిన్ తయారీలో నిమగ్నమై, కోడలికి పని పురమాయించింది. సుందరి మాత్రం 'ఈ పని నాకే చెప్పాలా? ఏం! తన కూతురికి చెప్పొ

## చెట్టు తల్లి!

అమ్మ
చెట్టు లాంటిదే!
అమ్మ వంటకు
చెట్టు వంటచెఱకు!!

## వుమర్!

ఆట పోయిందని
నీ కంట 'తడి'
ఆరకముందే
నీ కంట రహస్యాలు
ప్రపంచానికి
చేరుతాయన్న బెంగతో
నీకు అన్యాయం చేశారు!
ప్రతి బంతీ నిన్ను
తాకేట్లు
గుండె మైదానం చేసుకున్నావు!
వుమర్
అమర్ రహే!!

-గుడిమెట్ల గోపాలకృష్ణ

చ్చుగా' అని మనసులోనే అనుకుంటూ ముక్తసరిగానే సహాయం చేసింది. అలా సుందరి మదిలో మెదిలిన ఆలోచనే క్రమణా ఆమె మెట్టినింటి జీవితానికి చరమగీతం పాడింది.

ఆ రోజు మొదలు ప్రతిరోజూ ఏదో విషయంలో అత్త, ఆడపడుచులతో గొడవ పడడం నిత్యకృత్యమై పోయింది సుందరికి.

సుందరి ఏం చేసినా తన 'పెద్ద కూతురే' అనుకుని సర్ది చెప్పుకునేది శారదమ్మ. రంగారావుకు, ప్రసాద్‌కు ఇవేవీ పట్టేది కాదు. అయినా శారదమ్మ ఏనాడయినా కోడలి గురించి చెడుగా చెపితే కదా వాళ్లకి తెలిసేది.

రోజు రోజుకూ కోడలి ప్రవర్తన మితిమీరడంతో విసిగిపోయిన శారదమ్మ ఈ విషయం భర్తకు, కొడుక్కు చెప్పాలనుకుంది. కానీ అదును చూసుకుని సుందరే వాళ్లకు చెప్పి భోరున ఏడ్చింది.

"పుట్టింట్లో కాస్త గారాబంగా పెరిగిన పిల్ల. పెద్ద దానివి, అన్నీ తెలిసిన దానివి నీవే సర్దుకు పోవాలి" అంటూ శారదమ్మకే నచ్చచెప్పారు ఇద్దరూ.

ఇక ఈ ఇంట్లో తనకు మనశ్శాంతి వుండదు కాబట్టి అదును చూసుకుని వేరు కాపురం పెట్టాలన్న నిర్ణయానికి వచ్చింది సుందరి.

సుందరి ఆలోచనలన్నీ కమర్షియల్‌గా వుంటాయి. మానవ సంబంధాల్ని డబ్బుతో మాత్రమే చూస్తుంది. ఆ ఇంట్లో ఓ పెద్ద మామిడిచెట్టు వుండేది. వేసవి వచ్చిందంటే చల్లని నీడ, వేలాడే పండ్లతో నిండు ముత్త యిదువులా వుండేది. శారదమ్మకు ఆ చెట్టంటే ప్రాణం. అలాంటి మామిడి చెట్టును కొట్టేసి అక్కడ ఓ పోర్షన్ కడితే నెలనెలా కిరాయిలు వస్తాయన్నది సుందరి ఆలోచన. ఆలోచన వచ్చిందే ఆలస్యం బయట పెట్టింది. కానీ, 'తన బొందిలో ప్రాణముండగా ఆ చెట్టును తీయడం కుదర్దు' తెగేసి చెప్పింది శారదమ్మ. ఇంకేముంది, సుందరికి వేరు కాపురానికి మార్గం సుగమం అయింది. "నా మాటకు విలువలేని ఇంట్లో నేనుండలేనంటూ" ప్రసాద్ చెవులు కుట్టసాగింది.

విషయం తెలిసిన దగ్గర్నుంచీ పచ్చి మంచినీళ్ళ యినా ముట్టలేదు శారదమ్మ. "అయ్యో! నలుగురుకీ ఈ విషయం తెలిస్తే ఏమనుకుంటారు. అత్తగారే వేరుకుంపటి పెట్టించిందని ఆడిపోసుకోరూ" అనుకుని కోడల్ని ఎంతగానో బతిమాలింది.

అప్పటికే 'వేరుకాపురం' మత్తులో వున్న సుందరికి అత్తగారి మాటలు చెవికెక్కలేదు. "ఈ వేసవి తర్వాత మామిడిచెట్టు తీయించేద్దాం. నీ యిష్ట ప్రకారమే కానిద్దాం" అంటూ ఎంత చెప్పినా వినిపించుకోలేదు. ఇక ఆ ఇంట్లో వుండే ఆలోచనలో లేదు సుందరి. నోట్లో నాలుక లేని ప్రసాద్ మూగగా వుండిపోయాడు.

## సంధించిన అస్త్రం

అక్షరాలు రెండే
అర్థం కొండంత
ప్రేమ అనే మాటకు నిర్వచనం తాజ్‌మహల్
లైలా మజ్నూలు దేవదాసు పార్వతి
సలీం అనార్కలి... వీళ్ళంతా
ప్రేమకు వారసులు.
ప్రాణత్యాగం ప్రేమకు చిహ్నం కాదు
వెంట పడటం ప్రేమకు సాక్ష్యం కాదు
సాధించి అందుకోవటం అంతకన్నా కాదు
ప్రేమ ఒక మధుర భావన.
గుండెలోతుల్లో సముద్రమంత భావనై
కళ్ళలో కాంతుల సెలయేరై
మాటల్లో మంచినీరై
ప్రేమికుని హృదయాన్ని కదిలించి, కరిగించాలి
సున్నితమైన, సుతిమెత్తనైన భావం ప్రేమ
రెండు మనసుల అంతఃకలయిక
హృదంతరాళాల నుండి చెలమలా
ఉబికి, ఉబికి ఉరికి కన్నుల నుండి
ప్రతిఫలించే కాంతి స్వప్నం
మనసులు కలిసిన, మమతలు పెరిగిన
శరీరాల సంగమం
వికసించిన ప్రేమ సుమం
వయసు మీరినా
ముదిమి చేరినా
వాడనిదీ, వీడనిదీ
గుండె గది నుండి నవతా మానవతా
పరిమళాలను ప్రపంచానికందించే కుసుమం
అందరికీ సంతోషాన్ని- సంబరాన్ని
విఫలమైన గుండెకు మధుర జ్ఞాపకాన్ని
అందించే పాశుపతాస్త్రం ప్రేమ
మంత్రించిన బాణం
మనసులో జ్వలించే వలపు ఒకటే.

(వాలెంటైన్స్ డే సందర్భంగా)

-బి. విజయ

తల్లిదండ్రుల్ని, ఇంటిని, తను పుట్టినప్పటి నుండి నీడ నిచ్చిన మామిడిచెట్టునీ వదిలి సుందరితో కొత్త కాపురం పెట్టేశాడు.

○ ○ ○

కొడుకు, కోడలు ఇంటి నుంచి వెళ్లిపోయాక, ఏడ్చి ఏడ్చి, కన్నీళ్లు ఇంకిపోయి ఏడ్వడమూ మానేసింది శారదమ్మ. రంగారావుగారు మాత్రం మునుపటిలానే వున్నాడు.

స్వప్న చదువు పూర్తవడంతో పెళ్లి చేసేశాడు రంగారావు. కట్నం కింద ఇంటిని స్వప్నకు ఇచ్చాడు. అయినా అమ్మా నాన్నలున్నంత వరకూ ఆ ఇంట్లోనే వుండాలన్నది స్వప్న కోరిక. ఎందుకంటే తన తల్లికి ఆ ఇల్లన్నా, ఆ మామిడి చెట్టన్నా వున్న మమకారం ఎలాంటివో తనకు తెలుసు.

అపుడపుడు ప్రసాద్ తల్లిదండ్రుల్ని చూడటానికి వచ్చేవాడు, సుందరికి తెలీకుండానే. చెల్లెలి పెళ్లికి సుందర్ని బ్రతిమాలి ఫంక్షన్ హాల్ వరకు తీసుకు వచ్చాడు. పెళ్లవగానే అట్నుంచటే వెళ్లిపోయింది.

తండ్రి ఇచ్చిన ప్లాట్‌లో ఇల్లు కట్టాలని, ప్రసాద్‌ను పోయి మామగారి దగ్గర ఏమన్నా డబ్బులు తీసుకురమ్మని పంపింది. "నీకు తెలీనిది ఏముందిరా! చెల్లెలు పెళ్లికే అష్టకష్టాలూ పడ్డాను, ఇంక ఏమి మిగిలిందంటూ" తండ్రి చెప్పేసరికి, చేసేదిలేక వెనుదిరిగాడు ప్రసాద్. ఉత్తి చేతుల్తో వచ్చిన ప్రసాద్‌ను చూసి, "ఉన్నదంతా మీ చెల్లికే రాసియ్యమనకపోయావా" అంటూ అరిచింది. ఇది నిత్యకృత్యమయిన ప్రసాద్, తన మూగనోముకు జతగా చెవిటి వ్రతాన్నీ జోడించాడు.

ఇల్లు పూర్తయి, కొత్తింట్లోకి మారేటప్పటికి సుందరి తల్లి కూడా అయింది. రాజుకు జన్మనిచ్చింది.

రంగరావుగారు కాలం చేయడంతో తల్లి బాధ్యత స్వప్న మీదే పడింది. అన్నయ్య ఎలాగూ రాలేదు కనుక, తన తల్లికి ఇష్టమయిన ఆ ఇంట్లో వుండాలని నిర్ణయించుకుంది.

○ ○ ○

కాలక్రమంలో సుందరి కాస్తా సుందరమ్మ అయింది. కొడుకు రాజు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా ఐదంకెల జీతమే సంపాదిస్తున్నాడు. ఓ అమ్మాయిని చూసి పెళ్లి ఖాయం చేసింది సుందరి. స్వాతిని చూసినపుడు అమాయకంగా అనిపిస్తే ఇలాంటి కోడలే కావాలనుకుంది.

కొత్త కోడలు స్వాతి పుట్టింట్లో తన అత్తకంటే గారాబంగా పెరిగింది. మరి అణిగి మణిగి ఎలా వుంటుంది? పెళ్లయిన నాలుగు రోజులకే సుందరమ్మ ఆశలన్నీ అడియాసలయ్యాయి. తను ఏం చెప్పినా నోరెత్తకుండా చేసుకుపోవాలనే అత్తకు, స్వాతి ఓ గుదిబండలా తయారయింది. అపుడు అత్తగారింట్లో కొడుకుగా ప్రసాద్ పోషించిన పాత్రే ఇపుడు రాజు పోషిస్తున్నాడు. తరాలు మారినా, యుగాలు మారినా ఇలాంటి పాత్రలు మారవని సుందరమ్మకు

## పల్లెటూరి ఎండలు

ఎండ మీద ఎండ కొట్టి
బండ పగిలె ఎండ కొట్టి
కండ కరిగె ఎండ కొట్టి
గుండె లేని ఎండ చూసి
గుండె పగిలి చెరువు ఏడ్చె
బురద గుంట గేదె పొరలె
చెట్టు కొమ్మన పక్షి కునికె
గుండె లేని ఎండ చూసి
గుడిసె నీడ ముదుసలి పండె
ఈతబావి పిల్లల పిలిచె
పీర్లచావడి ముచ్చటకు పిలిచె
గుండెలేని ఎండ చూసి
పల్లెటూరి చెట్టు చేమ
మౌన దీక్షన మునిగితేలె.

ఎండకాలం పల్లెటూరు
చెట్టు నీడన గుడిసె నీడన
బావి గట్టున గుడి ముంగిట
చింత విడిచి సేదదీరె

చెలమ నీటి తియ్యదనానికి
కుండ నీటి చల్లదనానికి
ఎండ బడలిక తోకముడుచు
మరిచిపోని తీపిగుర్తుగా మిగిలిపోవు

పల్లె సొగసుల మల్లెతీగ
మనసు కొమ్మకు ప్రాకునోయి
మరపురాని మరవలేని
జ్ఞాపకాల పుత్తడి బొమ్మ
పల్లెటూరి అమ్మ.

-జె. కొండన్న

బోధపడింది.

అంత మంచి దేవతలాంటి అత్తగారికి శోకం మిగిల్చినందుకు తనకు ఈ బాధలు తప్పవన్న సత్యాన్ని తెలుసుకుంది. ఆవిడకన్నా వృద్ధాప్యంలో చూసుకోవ దానికి కూతురన్నా వుంది. మరి నాకు? ఈ ఆలోచన వచ్చినపుడల్లా నిద్రపట్టేది కాదు సుందరమ్మకు. తాను కూతురయినా, కోడలయినా స్వాతే అనుకుంది. మరి తను ఇలా చేస్తుందేమిటి? పెళ్లయిన కొత్తలో తను శారదమ్మ గారిని పెట్టిన బాధల్ని తలుచుకుని కుమిలి కుమిలి ఏడ్చింది తనలో తానే.

ప్రసాద్ ఇంటికి వచ్చినపుడల్లా మనవడు తింటా డని మామిడిపళ్లు పంపేది శారదమ్మ. తనకు నచ్చని మామిడిచెట్టు పండ్లని ఇంటిలోకి తేవద్దనేది సుందరి. పనివాళ్లకు ఇవ్వమనేది. కన్న తల్లి మీది ప్రేమతో ఆ పళ్లు తినేవాడు ప్రసాద్. అలా తిని విసిరేసినది పెరట్లో మొలకెత్తి, మొక్కై పెరగసాగింది. కానీ పెరిగి పెద్ద దయిన ఆ మామిడి చెట్టు ఇపుడు తనకిష్టంలేని మామిడిచెట్టు కాదు. తనను కన్న కూతురిలా చూసిన శారదమ్మకు ప్రతిరూపం. ఆ రాత్రే భర్తతో చెప్పింది విషయమంతా. తన భార్యలో వచ్చిన మార్పుకు సంతోషించే స్థితిలో లేడు ప్రసాద్. కన్న తల్లిదండ్రులకు పున్నామ నరకం తప్పించాల్సిన కన్న కొడుకు వారికి తీరని శోకాన్ని మిగిల్చినపుడు వారు పడిన వేదన ప్రసాద్ ఇంకా మరిచిపోతేగదా!

శారదమ్మ గారూ కాలం చేసిన తరువాత, తన భర్తకు అమెరికాలో ఉద్యోగ అవకాశాలు రావడంతో ఆ ఇంటిని అమ్మి వెళ్లిపోవాలని పేపరు ప్రకటన ఇచ్చింది స్వప్న.

బంధువుల ఇంట్లో పెళ్లికని నాలుగు రోజులు పోయి వచ్చిన సుందరమ్మకు ఇంట్లోకి రాగానే పెద్ద షాక్ తగిలినట్లయింది. తనకిష్టమయిన, తన కన్న తల్లిలాంటి శారదమ్మ గారికి ప్రతిరూపంగా చూసుకుం టున్న మామిడి చెట్టును, కనీసం తనతో మాట మాత్రమయినా చెప్పకుండా కొట్టించేసి అక్కడో పోర్షన్ వేయడానికి, ఏర్పాట్లు చేస్తుంది స్వాతి. తలంతా తిప్పుతున్నట్లనిపించి, సోఫాలో కూలబడిపోయింది సుందరమ్మ. కాలచక్రం గిర్రున తిరుగుతున్నట్లు సుంద రమ్మ ఆలోచనలు కూడా వున్నాయి. తనకంటే తన కోడలు బలవంతురాలిపుడు ఆ ఇంట్లో. తాను మామిడి చెట్టు కొట్టించాలన్నపుడు తన అత్తగారు ఎంత క్షోభ పడిందో తెలిసొచ్చింది. ఆ ఇంట్లో తన స్థానం ఏంటో తెలిశాక, ఆ రాత్రంతా కునుకు పట్టలేదు సుంద రమ్మకు. అన్నింటికి అలవాటు పడిన ప్రసాద్ మాత్రం హాయిగా నిద్రపోతున్నాడు.

పేపర్లో స్వప్న ఇచ్చిన ప్రకటన చూసింది సుంద రమ్మ. ఎలాగయినా ఆ ఇంటిని కొని, కన్న తల్లిలాంటి శారదమ్మ ఋణం తీర్చుకోవాలనుకుంది. తనకయితే స్వప్న ఇల్లు అమ్ముతుందో లేదోనని, తెలిసిన వాళ్ల ద్వారా బేరం చేయించి కొనుక్కుంది. ఇక ఆ ఇంట్లోనే వుండాలని నిర్ణయించుకుంది. ఈవిడ పీడ వదిలి నందుకు లోపలే సంతోషించినా, "ఎందుకత్తయ్యా! ఇది మాత్రం మీ ఇల్లు కాదా!" అంటూ నంగనాచి కబుర్లు చెప్పింది స్వాతి. ఇవన్నీ వినే స్థితిలో లేదు సుందరమ్మ.

❍ ❍ ❍

ఆ రోజు ఉగాది. కొద్దిపాటి సామానుతో ఇంట్లోకి దిగిన ప్రసాద్, సుందరమ్మలు పండుగకు ఇల్లంతా అలంకరించారు. మామిడిచెట్టు కింద కూర్చుని ఉగాది పచ్చడి చేస్తున్న సుందరమ్మకు దానికి తన జీవితానికి దగ్గరి సంబంధమున్నట్లనిపించింది.

తను పుల్లవిరుపు మాటల్తో అత్తగారికి చేసినది పులుపును, తన కోడలు తనకు చేసిన గాయం చేదునూ, జీవిత చరమాంకంలో తన తప్పుకు తాను చేసుకుంటున్న ప్రాయశ్చిత్తం తియ్యగానూ అనిపిం చాయి.

కాలం ప్రతి మనిషికీ ఎన్నో జ్ఞాపకాల్ని మిగుల్చు తుంది. మనిషి జీవితం తీపి, చేదు జ్ఞాపకాల సంగ మం. మనిషి మనసు జ్ఞాపకాల విహంగం. తీపి జ్ఞాప కాలు వినువీధుల్లో విహరింపచేస్తే, చేదు జ్ఞాపకాలు కష్టాల కడలిలో ముంచెత్తుతాయి. తీరాన్ని తాకి, వెనుదిరిగే అలల్లాంటి చేదు జ్ఞాపకాలకు ప్రతిగా మనిషి చేసుకునే ప్రాయశ్చిత్తం, ఉవ్వెత్తున ఎగిసిపడే అలల్లా, కడలి తరంగంలా, అంబరాన్ని తాకే సంబరాన్ని మిగు ల్చుతుంది.

ఆ మామిడి చెట్టు కింద కూర్చున్నపుడల్లా, కన్న తల్లిలాంటి శారదమ్మ ఒళ్లో పడుకున్నట్లుండేది, దాని తియ్యటి పండ్లు తిన్నపుడల్లా, చిన్నపుడు తన కన్న తల్లి తినిపించిన గోరుముద్దలు గుర్తుకువచ్చేవి సుం దరమ్మకు.

సుందరమ్మకు, కాలం తనకు మిగిల్చిన ఎన్నో జ్ఞాప కాల్లో, మరిచిపోలేని తీపి జ్ఞాపకం ఆ మామిడి చెట్టు. ■